సీఎం పర్యటన.. ట్రాఫిక్ డైవర్షన్

● సీపీ సన్‌ప్రీత్ సింగ్

జనగామ: స్టేషన్‌ఘన్‌పూర్‌లో నేడు(ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్‌కు సంబంధించిన వివరాలను వరంగల్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ శనివారం వెల్లడించారు. శివునిపల్లి ఏరియాలో సీఎం బహిరంగ సభ ఉన్న కారణంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. అవి ఇలా ఉన్నాయి.. లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల, కుందారం, కోలుకొండ, ఈరంటి, గూడూరు, ఇప్పగూడెం, అలాగే రఘునాథపల్లి మండలం కోమల్ల, గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామాల నుంచి వచ్చే వాహనాలు వయా రాఘవాపూర్, కుర్చపల్లి, ఇప్పగూడెం నుంచి వచ్చే వారు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం కోమటిగూడెం, రంగరాయగూడెం, సముద్రాల గ్రామాల నుంచి వచ్చే వాహనాలు వయా ఇప్పగూడెం నుంచి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఛాగల్, కొత్తపల్లి, తాటికొండ, మీదికొండ, రాఘవపూర్, తానేదార్‌పల్లి గ్రామాల నుంచి వచ్చే వాహనాలు వయా రాఘవాపూర్, కుర్చపల్లి, ఇప్పగూడెం, అలాగే జఫర్‌గఢ్ మండలంలోని జఫర్‌గఢ్, ఉప్పుగల్, తిమ్మంపేట, తిడుగు, తమ్మడపల్లి, సాగరం, రేగడితండా, రఘునాథపల్లి, ఓబుల్‌కేశ్వాపూర్, కోణాయచలం, దురియతండా, తిమ్మాపూర్, షాపల్లి, హిమ్మత్ నగర్, గూడూరు, ఇప్పగూడెం, తీగారం, సూరారం, మాగ్దుంతండా గ్రామాల నుంచి వచ్చే వాహనాలు లక్ష్మీ వెంచర్‌లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. చిల్పూర్, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, హనుమకొండ వైపు నుంచి వచ్చే వాహనాలు స్టేషన్ ఘన్‌పూర్ మీదుగా లక్ష్మీ రైస్ మిల్లు వెనుక భాగంలో నిలపాలని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సీపీ సన్‌ప్రీత్ సింగ్

అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతా..

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్: ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో తాను పాటుపడుతానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని తిడుగు గ్రామానికి నూతన బస్సు సర్వీసును ఎమ్మెల్యే గ్రామస్తులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 20 ఏళ్లుగా బస్సు సౌకర్యం లేక తిడుగు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందన్నారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్య ధరమ్‌సింగ్, నాయకులు బజ్జూరి కృష్ణమూర్తి, బజ్జూరి మణికాంత్, గోపు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



బస్సు సర్వీసు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీహరి తదితరులు

క్లుప్తంగా

సాంకేతికతతో వినియోగదారులకు సేవలు

జనగామ రూరల్: సాంకేతికతతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి.వేణుమాధవ్ అన్నారు. శనివారం పట్టణంలో అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్‌లో భాగంగా స్తంభాలకు యూనిక్ పోల్ నంబరింగ్ కోసం పెయింటింగ్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 33 కేవీ 43 పోళ్లకు, 11 కేవీ 361 స్తంభాకు నంబరింగ్ పూర్తయిందని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ సమస్య ఏర్పడితే పోల్ మ్యాపింగ్ నంబర్ ద్వారా లొకేషన్ తెలుసుకుని వెంటనే పరిష్కరించవచ్చన్నారు. విద్యుత్ అంతరాయం తగ్గించడంలో యూనిక్ పోల్ నంబరింగ్ తోడ్పడుతుందన్నారు.

అవగాహన

నర్మెట: నర్మెట మండలంలోని మల్కపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ తంగెళ్లపల్లి వేణుమాధవ్, ఏడీలు, ఏఈ, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

వస్తువుల అందజేత



రఘునాథపల్లి: వెల్ది గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రానికి గుర్రాల చంద్రయ జ్ఞాపకార్థం అతని కుమారుడు లక్ష్మణ్ సొంత ఖర్చులతో బీరువా, కుర్చీలను శనివారం అందజేశారు. ఏఎన్ఎం యశోధ, ఆశ వర్కర్లు రాజకుమారి, సరస్వతి, అనిత, యాదగిరి, మల్లేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట



బచ్చన్నపేట: సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ పేదల సంక్షేమార్థం పథకాలను అమలు చేస్తున్నారని కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ కొప్పురపు జయప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడారు. నేడు (ఆదివారం) స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించే సీఎం సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లాలని అన్నారు. ఇజ్జగిరి రాములు, చల్ల రమేష్‌రెడ్డి, ఎర్రం భాస్కర్, మామిండ్ల చందు, రాపెల్లి చక్రపాణి పలువురు పాల్గొన్నారు.

ఆలయానికి హుండీ, ఢమరుకం బహూకరణ



పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయానికి భక్తులు ఢమరుకం, హుండీ బహూకరించినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు శనివారం తెలిపారు. వల్మిడి గ్రామానికి చెందిన బొబ్బల రత్నయ్య, పద్మ, వారి కుటుంబసభ్యులు పరశురాములు, వెంకటేష్ రూ.40 వేల విలువైన హుండీ, బొబ్బల రామస్వామి, సత్తమ్మ జ్ఞాపకర్థం వారి కుమారులు రంగయ్య, సత్తయ్య, నర్సయ్య రూ.20 వేల విలువైన ఢమరుకాన్ని ఆలయానికి సమర్పించారన్నారు.

అభ్యసన సామర్థ్యం మెరుగుపర్చడమే లక్ష్యం



తరిగొప్పుల: కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ జానకి



జనగామ రూరల్: మాట్లాడుతున్న కృష్ణమూర్తి

తరిగొప్పుల: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగు పరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈఓ నెల్లుట్ల జానకి అన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యార్థుల అభ్యసనా సామర్థాలను పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత బోధన కార్యాక్రమాన్ని మండలంలోని అబ్దుల్ నాగారంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. కాంప్లెక్స్ హెచ్ఎం బానోతు రవీందర్, తెలంగాణ సీడ్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, హెచ్ఎం వెంకట్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అర్జుల లక్ష్మి, సుంకరి పారిజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐ ల్యాబ్ ప్రారంభం

జనగామ రూరల్: మరిగడి ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత ల్యాబ్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్‌ను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. హెచ్ఎం రేణుకుంట్ల మురళి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రజిత పాల్గొన్నారు.

బచ్చన్నపేట: చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలి మండల విద్యాధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దబ్బగుంటపల్లి, ఇటుకాలపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత విద్యాబోధన ల్యాబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిల్పూరు: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొందించేందుకే ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని చిన్నపెండ్యాల కాంప్లెక్స్ గెజిటెడ్ హెచ్ఎం గుడిమల్ల సంపత్‌కుమార్ అన్నారు. రాజవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. హెచ్‌యం శ్రీనివాస్, సీఆర్‌పీ రవీందర్ పాల్గొన్నారు.

రామచంద్రం మృతి తీరని లోటు

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: వీరనారి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనుమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ రామచంద్రం మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రెడ్డిగార్డెన్‌లో రామచంద్రం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కలిసి ఎమ్మెల్యే హాజరై రామచంద్రం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం కుటుంబ సభ్యులు చిట్యాల సంపత్, స్వేత, ఉమారాణి, కవిత, మాజీ ఎంపీ ధారవత్ రవీంద్ర నాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీరాంభద్రయ్య, మార్కెట్ చైర్‌పర్సన్ లావుడియ మంజుల, బ్లాక్ కాంగ్రె అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గరిగాని కుమారస్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.



సంతాపసభలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి, రామచంద్రం కుటుంబసభ్యులు

నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటేశ్వర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రచార ఆర్భాటాలు తప్ప జరిగిన అభివృద్ధి శూన్యమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఘన్‌పూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కడియం శ్రీహరికి పదవులపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు. డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆర్టీసీ బస్సు డిపో లేకపోవడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, రైతుల గోడు పట్టించుకున్న వారు లేరన్నారు. రూ. వందల కోట్ల అభివృద్ధి అంటూ ప్రచారాలు చేయడమే తప్ప ఎక్కడా తట్ట మట్టి తీసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. సీఎం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశాకే స్టేషన్‌ఘన్‌పూర్‌కు రావాలన్నారు. నాయకులు రడపాక ప్రదీప్, కొలనుపాక శరత్‌కుమార్, కత్తి సందీప్, తాళ్లపల్లి సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

● సీపీఎం నాయకులు

జఫర్‌గఢ్/బచ్చన్నపేట/చిల్పూరు/దేవరుప్పుల/లింగాలఘణపురం/పాలకుర్తిటౌన్/నర్మెట: సాగు నీరందక ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించి బాధిత రైతులను ఆదుకోవాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు మండల కేంద్రాల్లో సీపీఎం ఆధ్వర్యాన నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎండిన పంటలపై సంబంధిత అధికారులతో వెంటనే సర్వే నిర్వహించి ఎకరాకు రూ. 50 వేల నష్టపరిహారం రైతులకు ఇవ్వాలన్నారు. ఈ విషయంపై స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న సభలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సింగారపు రమేష్, గుండెబోయిన రాజు, సాదం రమేష్, సుంచు విజేందర్, ఆవుల ప్రభాకర్, సాదం శ్రీనివాస్ దేవదానం, ఇంటి వెంకటరెడ్డి, ధర్మభిక్షం, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, నర్సింహులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి

దేవరుప్పుల: ఉపాధ్యాయుల బోధనలతోపాటు తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పిల్లలు విద్యాభివృద్ధి సాధ్యమని సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అంబటి అంజయ్య అన్నారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లితండ్రుల సమక్షంలో కథలు చెప్పడం, రాయడం, పద్యపఠనం, భాషా పరిజ్ఞానం, చతుర్విధ ప్రక్రియలు, ప్రాజెక్ట్ పనులకు సంబంధించిన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం తల్లితండ్రులకు కూడా గ్రామీణ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునీత, తల్లి తండ్రులు రాజు, జ్యోతి, నరేష్, ఉమ, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలు పెంచుకోవాలి

బచ్చన్నపేట: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని మండలంలోని బిషప్ తుమ్మబాల హైస్కూల్ హెచ్ఎం వై. బాల రెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్మెట: విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకోవాలని ఎంఈఓ ఐలయ్య అన్నారు. బొమ్మకూరు, మల్కపేట, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హెచ్ఎంలు రామరాజు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, అకౌంటెంట్ రోజా, మల్కపేట ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.


ఘనంగా చక్రస్నానం పూజలు



స్వామివారి చక్రస్నానం పూజలో భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా చక్రస్నానం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కలకోట రామానుజచార్యులు, కలకోట రంగాచారి తదితర అర్చకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో స్వామివారికి చక్రస్నానం పూజలు చేపట్టారు. భక్తులు కొలిపాక సతీష్, యాద శ్రీనివాస్, తెల్లాకుల రామక్రిష్ణ, గొరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం



జనగామ రూరల్: సమావేశంలో పాల్గొన్న నాయకులు

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్: బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం, జిల్లా ఇన్‌చార్జ్ బస్వగల్ల సిద్దయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించి కాన్షీరాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు రాపాక శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నారబోయిన రాజు, జలగం ప్రవీణ్, అక్కినపెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకుల అర్ధనగ్న నిరసన ప్రదర్శన

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీల వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారంతో ఏడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాయకులు అర్ధనగ్న నిరసన ప్రదర్శనతో నిరసన చేపట్టారు. కాగా, దీక్షలకు బైరపాక ప్రభాకర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం నవీన్, గాదె శ్రీధర్, నలిమెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ అనంతరమే నియామకాలు చేపట్టాలి

రఘునాథపల్లి: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ప్రభుత్వ ఉద్యోగాలు నింపాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కావటి ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలకు శనివారం ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు సురేందర్, కుమార్, అబ్బయ్య, నాగేష్, అంజయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము - పాలకుర్తి

మం॥ పాలకుర్తి, జిల్లా జనగామ.

ఫైల్. నెం. అంగడి/GP/PLK/1/2025 — తేది : 15-03-2025

అంగడి బహిరంగ వేలం ప్రకటన

[illegible] G.O.MS No.456 (PR) [illegible] 11-06-1996 [illegible]

[illegible] 2025-26 [illegible] 19-03-2025 [illegible] 1-00 [illegible] 01-04-2025 [illegible] 31-03-2026 [illegible]

క్ర.సం.	2025-26 సం॥రపు వేలము వివరములు	
1	2025-26 సం॥రపు [illegible] వేలము డిపాజిట్ రూ॥	1,00,000/- డి.డి./నగదు
2	2025-26 సం॥రము [illegible] వేలము డిపాజిట్ రూ॥	50,000/- డి.డి./నగదు
3	2025-26 సం॥రపు [illegible] వేలము డిపాజిట్ రూ॥	10,000/- డి.డి./నగదు

[illegible] 100 రూ॥ స్టాంప్ పేపర్ [illegible]

నిబంధనలు :

1. [illegible]
2. [illegible] 19-03-2025 [illegible] 12.30 [illegible] 1.00 [illegible]
3. [illegible] 1/4 [illegible] 24 [illegible] 9 [illegible] 2025 [illegible] 1 [illegible] 31 2025 [illegible] 1/8 [illegible] (10) [illegible]
4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible] 1000/- [illegible]
10. [illegible] 1,50,000/- [illegible] 6,00,000/- [illegible]
11. [illegible]
12. [illegible]

నోట్ : 1. [illegible] (10) [illegible]

నోట్ : 2. [illegible] 200/- [illegible] 87561320465, SBI పాలకుర్తి IFSC CODE : SBIN0014240 [illegible]

[illegible]

సంక్షిప్త సమాచారం

లెదర్‌పార్కును పునరుద్ధరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి శివారులో ఉన్న లెదర్‌పార్కును పునరుద్ధరించి యువతకు ఉపాధి కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లెదర్‌పార్కు భవనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. నేడు జరిగే సీఎం సభలో లెదర్‌పార్కుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వారకల్యాణం



చిల్పూరు: చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం భక్త జన సందోహం మధ్య అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ వైభవంగా స్వామి వారి వారకల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తలంబ్రాల తయారీకి వడ్ల గింజల పంపిణీ

చిల్పూరు: భద్రాచలంలో నిర్వమించే సీతారాముల కల్యాణానికి తలంబ్రాల తయారీలో భాగంగా చిన్నపెండ్యాలలోని హనుమాన్ ఆలయంలో శనివారం వడ్లగింజలను నిర్వాహకులు పంపిణీ కోసం నిర్వాహకులు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు కరుణాకర్‌శర్మ మాట్లాడుతూ రాములోరి కల్యాణానికి గ్రామం నుంచి వడ్లను చేతితో ఒలిచిన గింజలను తలంబ్రాలుగా పంపేందుకు ఒక్కో ఇంటికి వడ్లగింజలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

అత్యుత్తమ ఫలితాల కోసం పాటుపడాలి



దేవరుప్పుల: ఆశించిన రంగాల్లో రాణించేందుకు ఇంటర్‌లో చేరేందుకు తొలి మెట్టుగా భావించే పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు పాటుపడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు, పూర్వవిద్యార్థిని దాసగాని ఉమ సూచించారు. శనివారం మండలంలోని నీర్మాల హైస్కూల్‌లో దాసగాని ఇస్తారి జ్ఞాపకార్థం ఆమె టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

ప్లేట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ

నర్మెట: లయన్స్ క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు శనివారం ప్లేట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. హెచ్ఎం దూడల రమేశ్, నాగమల్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు..

పాలకుర్తి టౌన్: ఎండ తీవ్రత ఎక్కువడ ఉండడంతో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద పాలకుర్తి రెండో ఎస్సై మేలక లింగారెడ్డి విద్యార్థులకు అరటి పండ్లతో పాటు వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఐఈఓ జితేందర్‌రెడ్డి, పోల్‌రాజు, డీటీ శంకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పాలకుర్తి: బమ్మెర పాఠశాలలో పనిచేస్తున్న రొడ్డ ఎల్లమ్మ భర్త రాములు ఇటీవల మృతి చెందాడు. కాగా, శనివారం రాములుతో కలిసి పాలకుర్తి పాఠశాలలో చదువుకున్న మిత్రుడు దర్దేపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు దేవగిరి సూర్య ప్రకాశ్ రూ.5వేల సాయం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, ఎంఈఓ నర్సయ్య అభినందించారు.

నియామకం

నర్మెట: యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కోశాధికారిగా మండలానికి చెందిన నక్కల రవి యాదవ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ శనివారం తెలిపారు. ఈమేరకు మండలం కేంద్రంలో రవికి నియామకపత్రాన్ని అందజేశారు. కోశాధికారిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడికి రవియాదవ్ కృతజ్ఞత తెలిపారు.

సత్కారం

జనగామ: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను హైదరాబాద్‌లోని అతని నివాసంలో మాల మహా సభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికుమార్ దంపతులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎమ్మెల్సీ దంపతులను సత్కరించిన తర్వాత, రాష్ట్ర రాజకీయాలపై చర్చించినట్ల తెలిపారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేశారు. హెచ్ఎం నర్సింగంగౌడ్, టీచర్లు పాల్గొన్నారు.